క్లుప్తంగా

చెక్కు అందజేత



అడ్డాకుల: మండలంలోని బలీదుపల్లి గ్రామానికి చెందిన లోకమోని రాములు అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవడంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆయనకు రూ.35వేలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కును రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మంగళవారం లబ్ధిదారుడికి వనపర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీధర్‌యాదవ్, నర్సింహ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పంపకం విషయంలో తల్లిపై దాడి

బాలానగర్ : ఆస్తి పంపకం విషయంలో ఓ తల్లిపై కుమారుడు, మనుమడు దాడి చేసిన ఘటనిది. ఎస్‌ఐ జయ ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా.. మండల పరిధిలోని మోతీఘనపూర్ రెవెన్యూ గ్రామ శివారులోని మేడిగడ్డ తండా గ్రామంలో పాత్లావత్ హునికి 5 ఎకరాల భూమి ఉంది. కాగా ఆస్తి పంపకం విషయంలో తేడా వచ్చిందంటూ హునిపై కుమారుడు నీల్య, మనుమడు శివకుమార్ మంగళవారం దాడి చేశారు. ఈ మేరకు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకుని నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. రిమాండ్ తరలించారు.

అగ్నిపథ్ అభ్యర్థులకు ఉచితశిక్షణ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఆర్మీ అగ్నిపథ్ పరీక్షల్లో పాస్ అయిన జిల్లా అభ్యర్థులకు ఇండియన్ సైనిక్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు అకాడమీ డైరెక్టర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈవెంట్స్‌లో 100శాతం మెరిట్ సాధించే విధంగా ప్రతి అభ్యర్థికి శిక్షణ ఇస్తామని ఆసక్తి గల వారు క్రిష్టియన్ పల్లి, ఆదర్శ కాలనీ అకాడమీ వద్ద సంప్రదించాలని, మరింత సమాచారం కోసం 7680835006 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ అధ్యక్షుడి మృతికి సంతాపం

అడ్డాకుల: మండలంలోని బలీదుపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు వీరస్వామి(41) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. మూడు రోజుల క్రితం అనారోగ్యానికి గురవడంతో కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనకు భార్య లలిత ఉన్నారు. వీరస్వామి మృతిపై గ్రామస్తులు, నాయకులు సంతాపం తెలియజేశారు.

ఆర్థిక సాయం

వీరస్వామి మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని మంగళవారం సాయంత్రం పదో తరగతి(2000–01) పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. స్వామి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అతడి భార్యకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

విద్యుత్ షాక్‌తో 21 గొర్రెలు మృతి

నవాబుపేట: విద్యుత్‌షాక్‌తో 21 గొర్రెలు మృతిచెందిన ఘటనిది. వివరాలు ఇలా ఉన్నాయి. కారూర్‌కు చెందిన ఊరడి పెద్ద జంగయ్య తన 21 గొర్రెలను గ్రామంలోని కొటంలో ఉంచాడు. కాగా మంగళవారం మండల పరిధిలోని లోకిరేవు గ్రామానికి చెందిన శివకుమార్ జేసీబీ ని అటుగా తీసుకుని వెళ్తూ పైన ఉన్న విద్యుత్ తీగలకు తాకించాడు. దీంతో వైర్లు తెగిపోయి గొర్రెల మంద ఉన్న కొటంపై పడ్డాయి. షాక్‌కు గురై 21 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. దీంతో జంగయ్య బోరున విలపించాడు. తనకు రూ. 3 లక్షల నష్టం వాటిలినట్లు తెలిపాడు. ఈ విషయంలో తనకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేయగ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పురుషోత్తం పేర్కొన్నారు.

మున్ననూర్‌లో ఎద్దు..

మిడ్జిల్: విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన ఘటనిది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని మున్ననూర్‌లో మంగళవారం సాయంత్రం రైతు దేవతుల ఆంజనేయులుకు చెందిన ఎద్దు వ్యవసాయ పొలం దగ్గర ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాక్‌కు గురైంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.80వేల వరకు ఉంటుందని ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతు కోరారు.

పిడుగు పాటుకు రెండు గేదెలు..

గండీడ్: పిడుగు పాటుకు రెండు గేదెలు మృతి చెందాయి. ఈ ఘటనకు చెందిన వివరాలు ఇలా ఉన్నాయి... గండీడ్ మండల పరిధిలోని రుసుంపల్లి గ్రామానికి చెందిన వడ్డె వెంకటయ్య పొలం వద్ద పశువులను మేపుతుండగా సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. ఈ క్రమంలో పిడుగు పడడంతో వెంకటయ్యకు చెందిన రెండు గేదెలు మృతి చెందాయి. దీంతో పాటు ఈదురు గాలులతో వర్షం పడడంతో అదే గ్రామానికి చెందిన పాత గల్ల భీమయ్య ఇల్లు పైకప్పు ఎగిరిపోయింది. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి పోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు.

‘డబుల్’ పనులు పూర్తిచేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్: అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులను జూన్ 5 లోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని సిద్దాయిపల్లి వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. డ్రెయినేజీ నిర్మాణం, మిషన్ భగీరథ నీటి ట్యాంకు, విద్యుత్ సౌకర్యం, సీసీ రోడ్లు నిర్మాణం, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయా శాఖ అధికారులతో పనుల పురోగతిపై చర్చించారు. జూన్ 2వ నుంచి ప్రారంభమయ్యే శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 5 లోగా ఎలాంటి పనులు ఉన్నా వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ట్యాంకు కోసం నిధులు మంజూరు కాగా టెండర్‌లు వేయలేదని అధికారులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు.

కేంద్ర మంత్రి స్పందించాలి

రైల్వే గేటు తెరవడంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రజల ఇబ్బందులపై సీఎం కేసీఆర్ కృషితో రూ.25 కోట్లతో బ్రిడ్జి పనులు పూర్తి చేశామన్నారు. ప్రజలు ఇబ్బందులను గుర్తించి రెండు నెలల సమయం ఇవ్వాలని రైల్వే అధికారులకు విన్నవించినా బ్రిడ్జి ప్రారంభించిన 4 రోజులుల్లో గేటు మూయడంపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. ఎంపీపీ ఆధ్వర్యంలో అఖిల పక్షం సమవేశం నిర్వహించి కిషన్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చినా నేటిని స్పందించ లేదన్నారు. పాలమూరు ప్రాజెక్టుపై జాతీయ హోదా ఇస్తామని స్వయంగా మోదీ జిల్లా పర్యటనలో చెప్పారని నేటికి ఎందుకు ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చెన్నకిష్టన్న, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, వైస్‌ఎంపీపీ నరేష్ గౌడ్ ఉన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి



వాల్‌పోస్టర్లతో నాయకులు

అడ్డాకుల: వాల్మీకీ బోయలను ప్రభుత్వం ఎస్టీ జాబితాల్లో చేర్చి ఆదుకోవాల్సిన అవసరముందని మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ ఎంబీ బాలకృష్ణ అన్నారు. మూసాపేట మండలం అచ్చాయపల్లి గ్రామంలో మంగళవారం ‘ఇంటింటికీ వాల్మీకీ సందేశం’ వాల్‌పోస్టర్‌లను ఆయన విడుదల చేసి మాట్లాడారు. చెల్లప్ప కమిషన్‌లో వాల్మీకులను గిరిజన జాబితాలో చేరిస్తేనే మేలు జరుగుతుందని నివేదిక ఇచ్చినా ప్రభుత్వాలు సరైన విధంగా స్పందించడం లేదని విమర్శించారు. కులవృత్తి లేని వాల్మీకులు కూడా అన్ని రకాల పన్నులు కడుతున్నా ప్రభుత్వం నుంచి పైసా కూడా పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో గద్వాల, వనపర్తి, మక్తల్, కొల్లాపూర్, దేవరకద్ర అసెంబ్లీ స్థానాల్లో వాల్మీకులు ఏకమై విజయం సాధిస్తేనే ఎస్టీ హోదా సాధించే అవకాశం ఉంటుందన్నారు. జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఇంటికి చేర్చే విధంగా వాల్మీకి సోదరులు కృషి చేయాలని బాలకృష్ణ పిలుపునిచ్చారు. సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ జానంపేట కృష్ణయ్య ఉన్నారు.

రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

జడ్చర్ల: సీఎల్‌పీ నేత మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా ఈ నెల 25న జడ్చర్లలో నిర్వహించనున్న కాంగ్రెస్ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని కోరుతూ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని టీపీసీసీ సెక్రెటరీ అనిరుధ్‌రెడ్డి తదితర నాయకులు ఆహ్వానించారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డిని కలిసి చర్చించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలతో నీటి సమస్యకు పరిష్కారం

బాలానగర్: ఇంకుడు గుంతలతో నీటి సమస్యకు పరిష్కారం అవుతుందని ఎంపీడీఓ కృష్ణారావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకుడు గుంతల వల్ల భూగర్భ జలాలు పెరిగి బోర్లు రిచార్జ్ అవుతాయని ఆయన వివరించారు. అందువల్ల ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాలని, ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకునే విధంగా సిద్ధం కావాలని సూచించారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం నుంచి పోత్సాహం అందుతుందని వివరించారు. ఈ మేరకు రూ.4 వేల నుంచి రూ.8 వేలు ప్రోత్సాహకం రూపంలో ఇంకుడు గుంత నిర్మించుకున్న వారికి అందే అవకాశం ఉందని వివరించారు.

గ్రామ దేవతల ప్రతిష్ఠాపన



పూజల్లో పాల్గొన్న మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర: గూరకొండలో మంగళవారం ఘనంగా గ్రామ దేవతల ప్రతిష్ఠాపన, బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పోచమ్మ తల్లి, కోట మైసమ్మ, ఊరలక్ష్మమ్మ, గజ్జలమ్మ తల్లికి ,బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి, నాయకులు ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కోయిల్‌కొండ: సీఎం కేసీఆర్ తమను రెగ్యులరైజ్ చేసేందుకు ఆదేశించడంపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఆమర చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు, ఉద్యోగులకు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నందకిశోర్, నరేష్, ప్రవీణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి శంకరప్ప ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల జేపీఎస్‌లు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



దేవరకద్రలో రికార్డులు పరిశీలిస్తున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

దేవరకద్ర: మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో మంగళవారం హైదరాబాద్ నుంచి వచ్చిన టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని మనగ్రోమోర్, తిరుమల, రాఘవేంద్ర, రైతుమిత్ర ఎరువులు విత్తనాల దుకాణాల్లో విత్తనాల శాంపిళ్లను తీసుకుని పరిశీలించారు. అలాగే రికార్డులను తనిఖీ చేశారు. స్టాకు వివరాలను తెలుసుకున్నారు. నకిలీ విత్తనాలు విక్రయించినా, నకిలీ మందులు అమ్మినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాకు వివరాలను సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రతి రైతుకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని వారు తెలిపారు. తనిఖీల్లో టాస్క్ ఫోర్స్ అధికారులు ఏడీఏ సుధారాణి, విత్తనాల పరిశీలకులు ప్రసన్న, సీఐ రవికుమార్, మండల వ్యవసాయ అధికారి రాజేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద నాలాపై నిర్మాణాల కూల్చివేత



పిల్లర్లను తొలగింపజేయిస్తున్న అధికారులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: శివశక్తినగర్‌లోని పెద్ద నాలాను ఆక్రమించి రెండు చోట్ల ఇళ్లు నిర్మిస్తుండగా మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఇందులో ఒకటి పిల్లర్లతో వంద గజాలకు పైబడి నిర్మిస్తుండగా ఈనెల 6న పనులను నిలిపివేసిన విషయం విదితమే. తాజాగా దీనికి కొద్ది దూరం లోనే మరో వ్యక్తి ఏకంగా 300 గజాల స్థలాన్ని ఆక్రమించి పునాదులు తీసినట్టు అధికారుల తనిఖీలో తేలింది. చివరకు ఈ రెండింటిని మంగళవారం జేసీబీతో తొలగించారు. మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, టీపీఓ లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సాగుతున్న వార్షికోత్సవాలు



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

స్టేషన్ మహబూబ్‌నగర్: అప్పన్నపల్లిలోని తిరుమల హిల్స్‌లో త్రినేత్ర దశభుజ వీరాంజనేయస్వామి దేవస్థానం పంచమ వార్షికోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా చేపట్టారు. అనంతరం ద్వాదశ ఆరాధన, ధ్వజారోహణం పూజలు చేశారు. బుధవారం సుప్రభాత సేవ, ఆరాధన, మహాపూర్ణాహుతి, శ్రీ పుష్పయాగం పూజలతోపాటు శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ శ్రీనివాస వ్రతధార రామానుజ జీయర్ స్వామివారి అనుగ్రహభాషణం ఉంటుందని శ్రీమత్ ఎంబెరుమనార్ పీఠం ప్రతినిధులు తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

హన్వాడ: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి (2002–2003) విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెంకన్న, కేశవులు, రాజేష్, ప్రవీణ్, యాదయ్య, మోహన్, శ్రీని వాసులు, ఆశన్న, కేశవులు, వెంకటయ్య, బాలయ్య, అనురాధ, నాగమణి, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఆర్‌ఆర్‌పై విస్తృతంగా అవగాహన



మాట్లాడుతున్న మహిళా సంఘం సభ్యులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలోని ఆయా వార్డుల్లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న రెడ్యూస్–రీయూజ్–రీసైకిల్ (ఆర్‌ఆర్‌ఆర్) సెంటర్లపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. తాజాగా మంగళవారం అబ్దుల్ కలాంనగర్, హనుమాన్‌పురా, రాజీవ్ గృహకల్ప, షాషాబ్‌గుట్ట తదితర చోట్ల మహిళా సంఘాల సభ్యులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12, 19వ వార్డు కౌన్సిలర్లు షేక్ ఉమర్‌పాషా, షబ్బీర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం బీసీల జనగణన చేపట్టాలి



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: దేశ వ్యాప్తంగా బీసీ జనాభా లెక్కలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని బీసీ మేధావుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పాత డీఈఓ కార్యాలయ ఆవరణలో ఉన్న సావిత్రిబాయి పూలే, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు బీసీల జనగణన కోసం సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్థికంగా, విద్యా పరంగా, రాజకీయ పరంగా, సామాజిక పరంగా బీసీలు ఎన్నో ఏళ్లుగా అణచివేతకు గురవుతున్నారని అన్నారు. బీసీల లెక్కలు తేల్చి వచ్చే బడ్జెట్‌ను కేటాయించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు. అంబేడ్కర్, జ్యోతిరావు పూలే కలలు గన్న స్వరాజ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, చెన్నయ్య, నవీన్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేగేటు తెరవాలని వినతి

దేవరకద్ర: మండలకేంద్రంలోని రైల్వే గేటు సమస్యను తక్షణం పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీజేపీ పాలమూర్ పార్లమెంట్ కన్వీనర్, దేవరకద్ర నాయకులు డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి కోరారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని కార్యాలయంలో డీఆర్‌ఎమ్ శరత్ చంద్రయాన్‌ను కలిసి రైల్వే గేటు అవసరం గురించి వివరించారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రం కావడం వల్ల, రెండు వైపుల ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రి ఉన్నందున అటు ప్రజలు తిరగడానికి గేటు అవసరం ఉంటుందని వివరించారు. పట్టణ ప్రజలను దృష్టిలో పెట్టుకుని వెంటనే గేటును తెరిచి సమస్యను పరిష్కరించాలని కోరారు. భవిష్యత్తులో ఇక్కడ అండర్ బ్రిడ్జి నిర్మాణం కూడ అవసరం ఉంటుందని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.

పంచాయతీల అభివృద్ధే లక్ష్యంకావాలి



మాట్లాడుతున్న డీపీఓ వెంకటేశ్వర్లు

కోయిల్‌కొండ: గ్రామపంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా కార్యదర్శులు పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు దమాయపల్లి, పారుపల్లి గ్రామాలలో పర్యటించారు. ఆదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను గ్రామస్థాయిలో ఏ విధంగా నిర్వహించాలో వారికి సూచించారు. ఎంపీడీఓ జయరాములు, ఎంపీఓ శ్రీదేవి, ఏపీఓ నర్సయ్య ఉన్నారు.

ఐటీఐ విద్యార్థులకు అవకాశాలు



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న పీఆర్ ఇంజనీర్లు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : ఐటీఐ చేసిన విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం జహంగీర్ పీర్ ఐటీఐ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు జంగీర్ పీర్ ఐటీఐ అంటే ఈ ప్రాంతం మొత్తం ఎంతో ప్రఖ్యాతి అని మళ్లీ ఆ స్థాయిలో ఈ కాలేజీలను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కష్టపడి పని చేసే మంచి విజయాలు ఉంటాయన్నారు. మంచిగా శిక్షణ అందించి విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. అధ్యక్షుడిగా సయ్యద్‌అబ్దుల్ ఖాదర్‌షా, ఉపాధ్యక్షుడిగా సల్మాన్, కార్యదర్శిగా అబ్దుల్‌ముక్తదీర్ కోశాధికారిగా ఇమ్రాన్, సహాయ సభ్యులుగా సత్తార్, ఖాకీర్‌ఖాన్, అచార్‌ముక్సాద్, సయ్యద్‌అలీ, సాదిక్, మద్రత్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పాలక వర్గ సభ్యులతో కలిసి షాషాబ్‌గుట్ట దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సిములు, ముడా చైర్మన్ వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్,వక్ఫ్ బోర్డు చైర్మన్ అన్వర్‌సాపాషా, కార్యదర్శి జాకీర్, తకీ పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్ పనులు పరిశీలన...

అనంతరం ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పనుల్లో వేగం పెంచాలన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ రూరల్ మండలం తెలుగుగూడెం గ్రామానికి చెందిన ప్రణవికి సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరు అయిన రూ.2 లక్షల చెక్కును బాధితకుంటుంబానికి మంత్రి అందజేశారు. నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పుస్తె, మెట్టెలు అందజేత

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మంగలి వెంకటేశ్ కుమార్తె రజిత పెళ్లి ఇటీవల నిశ్చయం కాగా, కావాల్సిన పుస్తె, మెట్టెలను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం అందించారు. కార్యక్రమంలో బీ ఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారు.

పునర్ వ్యవస్థీకరణపై హర్షం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్‌శాఖను పునర్ వ్యవస్థీకరణ చేయడంపై ఎస్‌ఈ శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను పీఆర్ ఇంజనీర్లు మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ మాట్లాడుతు పీఆర్ శాఖను ఇంజనీరింగ్‌లో సీఈ కార్యాలయం, నూతన సర్కిళ్లతో పాటు కొత్తడివిజన్లు, సబ్ డివిజన్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పునర్ వ్యవస్థీకరించినందుకు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగాల్లోని ఇతర శాఖలను పునర్ వ్యవస్థీకరించారాలని, ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న పీఆర్ ఇంజనీరింగ్ శాఖను కూడా వ్యవస్థీకరించడంతో పీఆర్ ఇంజనీర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి పనులు తమ శాఖ ద్వారా కొనసాగుతున్నాయని, ప్రభుత్వ ఆదేశాల మేరకు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. తమ శాఖను ముందుండి నడిపిస్తున్న పీఆర్ ఈఎన్‌సీ సంజీవరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈఈ నరేందర్‌రెడ్డి, డీఈ విష్ణు, ఏఈలు ఆ శాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.

ANDHRA PRADESH STATE FINANCIAL CORPORATION
(Incorporated under the State Financial Corporation Act. LXIII of 1951)
MAHABOOBNAGAR BRANCH
Vijayavandana Towers, Opp: Maruthi Showroom, Mettugadda, Mahaboobnagar - 509 002
Phone: 9949358509 - Email-apsfc.mbnr@gmail.com

PUBLIC NOTICE

This is to inform to the Public at large that our Corporation to be sanction a Term Loan of **Rs.670.00 Lakhsto M/S.Giridhari Constructions.,** Rep. by it's General Manager Finance Sri M. Narayana Reddy S/o M.Chenna Reddy, covered in 57/A, Sy No.57/2A, Sy No.54/A, Sy No.54/B, Sy No.57/1B, Sy No.54/C, Sy No.54/D, Sy No.54/E, Sy No.45/2, Sy No.46/A, Sy No.46/B, Sy No.46/D, Sy No.46, and Sy No.46/C, situated at Amisthapur Village, Bhoothpur Mandal, Mahaboobnagar District, under "General Loan Scheme". The following properties are propose to offer as Collateral Security for the above Term Loan:

COLLATERAL SECURITY PROPERTY:
Property belongs to M/S.Giridhari Constructions, represented by its General Manager Finance Sri M. Narayana Reddy S/o M.Chenna Reddy.

Item No.1:-Freehold interest in residential open plot **bearing No. 170**, covered by in Sy.No's 106,107,113,114 & 115, in total admeasuring **304.30** Sq Yards, situated in **"SEASON TOWN"** at Bureddypally Village & Badepally Municipality, Jadcherla Mandal, Mahaboobnagar District and bounded by **North**:Plot NO. 168 & 169, **South**:Plot No.171 &172, **East**:Others Land, and **West**:40'-0" Wide Road, and acquired through Regd. Sale Deed No. 2289/2022, dt: 02.02.2022 from M/s J Infotech Solutions and Four others at SRO Jadcherala Mandal, Mahabubnagar District.

Item No.2:-Freehold interest in residential open **plot bearing No. 174**, covered by in Sy.No's 106,107,113,114 & 115, in total admeasuring **183.33** Sq Yards, situated in **"SEASON TOWN"** at Bureddypally Village & Badepally Municipality, Jadcherla Mandal, Mahaboobnagar District and bounded by **North**:Others Land, **South**:40'-0" Wide Road, **East**:Plot No.175, and **West**:Plot No.173, and acquired through Regd. Sale Deed No. 2289/2022, dt: 02.02.2022 from M/s J Infotech Solutions and Four others at SRO Jadcherala Mandal, Mahabubnagar District.

Item No.3:-Freehold interest in residential open plot **bearing No. 187**, covered by in Sy.No's 106,107,113,114 & 115, in total admeasuring **622.22** Sq Yards, situated in **"SEASON TOWN"** at Bureddypally Village & Badepally Municipality, Jadcherla Mandal, Mahaboobnagar District and bounded by **North**:Plot No.185 & 186, **South**:Plot No.188, **East**:Road, and **West**:40'-0" Wide Road, and acquired through Regd. Sale Deed No. 2289/2022, dt: 02.02.2022 from M/s J Infotech Solutions and Four others at SRO Jadcherala Mandal, Mahabubnagar District

Item No.4:-Freehold interest in residential open **plot bearing No. 192**, covered by in Sy.No's 106,107,113,114 & 115, in total admeasuring **274.09** Sq Yards, situated in **"SEASON TOWN"** at Bureddypally Village & Badepally Municipality, Jadcherla Mandal, Mahaboobnagar District and bounded by **North**:Plot No.191, **South**:Plot No.193, **East**:Others Land, and **West**:40'-0" Wide Road, and acquired through Regd. Sale Deed No. 2289/2022, dt: 02.02.2022 from M/s J Infotech Solutions and Four others at SRO Jadcherala Mandal, Mahabubnagar District

Item No.5:-Freehold interest in residential open **plot bearing No. 193**, covered by in Sy.No's 106,107,113,114 & 115, in total admeasuring **312.59** Sq Yards, situated in **"SEASON TOWN"** at Bureddypally Village & Badepally Municipality, Jadcherla Mandal, Mahaboobnagar District and bounded by **North**:Plot No.192, **South**:40'-0" Wide Road, **East**:Others Land, and **West**:40'-0" Wide Road, and acquired through Regd. Sale Deed No. 2289/2022, dt: 02.02.2022 from M/s J Infotech Solutions and Four others at SRO Jadcherala Mandal, Mahabubnagar District

Item No.6:-Freehold interest in residential open **plot bearing No. 217**, covered by in Sy.No's 106,107,113,114 & 115, in total admeasuring **277.77** Sq Yards, situated in **"SEASON TOWN"** at Bureddypally Village & Badepally Municipality, Jadcherla Mandal, Mahaboobnagar District and bounded by **North**:Plot No.216, **South**:40'-0" Wide Road, **East**:Plot No.194, and **West**:40'-0" Wide Road, and acquired through Regd. Sale Deed No. 2289/2022, dt: 02.02.2022 from M/s J Infotech Solutions and Four others at SRO Jadcherala Mandal, Mahabubnagar District.

Item No.7:-Freehold interest in residential open **plot bearing No. 218,** covered by in Sy.No's 106,107,113,114 & 115, in total admeasuring **263.88** Sq Yards, situated in **"SEASON TOWN"** at Bureddypally Village & Badepally Municipality, Jadcherla Mandal, Mahaboobnagar District and bounded by **North**:Plot No.219, **South**:40'-0" Wide Road, **East**: 40'-0" Wide Road, and **West**:Plot No.226, and acquired through Regd. Sale Deed No. 2289/2022, dt: 02.02.2022 from M/s J Infotech Solutions and Four others at SRO Jadcherala Mandal, Mahabubnagar District

Item No.8:-Freehold interest in residential open **plot bearing No. 222**, covered by in Sy.No's 106,107,113,114 & 115, in total admeasuring **230.70** Sq Yards, situated in **"SEASON TOWN"** at Bureddypally Village & Badepally Municipality, Jadcherla Mandal, Mahaboobnagar District and bounded by **North**:Others Land, **South**:Plot No.221, **East**: 40'-0" Wide Road, and **West**:Plot No.223, and acquired through Regd. Sale Deed No. 2289/2022, dt: 02.02.2022 from M/s J Infotech Solutions and Four others at SRO Jadcherala Mandal, Mahabubnagar District

Item No.9:-Freehold interest in residential open **plot bearing No. 244**, covered by in Sy.No's 106,107,113,114 & 115, in total admeasuring **194.50** Sq Yards, situated in **"SEASON TOWN"** at Bureddypally Village & Badepally Municipality, Jadcherla Mandal, Mahaboobnagar District and bounded by **North**:40'-0" Wide Road, **South**:Others Land, **East**:Plot No.243, and **West**:Plot No.245, and acquired through Regd. Sale Deed No. 2289/2022, dt: 02.02.2022 from M/s J Infotech Solutions and Four others at SRO Jadcherala Mandal, Mahabubnagar District

Item No.10:-Freehold interest in residential open **plot bearing No. 245**, covered by in Sy.No's 106,107,113,114 & 115, in total admeasuring **241.33** Sq Yards, situated in **"SEASON TOWN"** at Bureddypally Village & Badepally Municipality, Jadcherla Mandal, Mahaboobnagar District and bounded by **North**:40'-0" Wide Road, **South**:Others Land, **East**:Plot No.244, and **West**:Others Land, and acquired through Regd. Sale Deed No. 2289/2022, dt: 02.02.2022 from M/s J Infotech Solutions and Four others at SRO Jadcherala Mandal, Mahabubnagar District.

The firm is offering the said properties towards the Collateral Security to Andhra Pradesh State Financial Corporation for the loan sanctioned to **M/S.Giridhari Constructions.,** Rep. by it's General Manager Finance Sri M. Narayana Reddy S/o M.Chenna Reddy, covered in Sy.No's: 57/A, Sy No.57/2A, Sy No.54/A, Sy No.54/B, Sy No.57/1B, Sy No.54/C, Sy No.54/D, Sy No.54/E, Sy No.45/2, Sy No.46/A, Sy No.46/B, Sy No.46/D, Sy No.46, and Sy No.46/C, situated at AMISTHAPUR Village, BHOOTHPUR Mandal, Mahaboobnagar District, and the firm has deposited the Original title deeds along with link documents to the Corporation and is creating Equitable Mortgage in favour of Andhra Pradesh State Financial Corporation by way of Memorandum of Deposit of title deeds.

Therefore, the general public are hereby informed not to enter into any contract or any sort of agreement with the above individual in respect of above properties. If any person/ Financial Institution/Bank have any objections of whatsoever for the proposed equitable mortgage, please inform the Undersigned in writing with documentary proof in support of your contentions within One Week from today, otherwise Corporation will proceed with equitable mortgage of the properties and thereafter no objection shall be entertained to whatsoever manner after the above stipulated time.

Date: 23.05.2023
Place: Mahaboobnagar

Sd/- SENIOR BRANCH MANAGER
A.P. State Financial Corporation
Vijayavandana Towers,
Opp: Post Office, Mettugadda,
Mahaboobnagar - 509 002
Cell No. 9949358509

H.O: 5-9-194, Post Box No.165, Chirag Ali Lane,
HYDERABAD - 500 001 (A.P.)
Ph. 040 - 23201646, 23201398, 23202547, 23202550 - 53
Fax : (040) - 23202972